1960
డిసెంబర్, 12.

## సేఠ్ జమ్నాదాస్ దాగా మరియు ఇతరులు
## వర్సెస్
## ఆదాయపు పన్ను శాఖ, కమీషనర్ ధక్షిణ బొంబాయ్,
## [జె.ఎల్.కపూర్, ఎమ్.హీదాయతుల్లాహ్ మరియు జె.సి.షా న్యాయమూర్తులు]

ఆదాయపు పన్ను చట్టం – రెండు సంస్థలు రిజిస్టర్ చేయబడినవి మరియు మరొకటి నమోదు [రిజిస్టరు] కానిది – రిజిస్టర్ చేయని సంస్థ నుండి వచ్చే ఆదాయం, ఒకవేళ 'నమోదిత సంస్థల నుండి వచ్చే నష్టాన్ని నుండి సెట్ ఆఫ్ చేయతగునా [తగ్గించగలదా] – నమోదిత సంస్థ యొక్క నష్టాలు , తదుపరి సంవశ్చరానికి ముందుకు తీసుకువెళ్ల తగునా – భారతీయ ఆదాయపు పన్ను చట్టం, 1922 (11 ఆఫ్ 1922), సెక్షన్లు 14(2), 16(1)(a) మరియు 24(1).

అప్పీలుదారులు రెండు నమోదిత సంస్థలు మరియు మరో నమోదుకాని సంస్థ భాగస్వాములు. 1948-49 మదింపు సంవత్సరానికి వారి లాభ నష్టాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

–నమోదిత సంస్థల నుండి నష్టం రూ. 1,902, 1,265, మొత్తం నష్టం రూ. 13,167. నమోదుకాని సంస్థ నుండి వచ్చిన ఆదాయం రూ. 26,110/- లాభం, ఇతర ఆదాయం రూ. 262. నమోదు చేయని సంస్థ యొక్క ఆదాయం పై సంస్థలకు పన్ను విధించబడింది. ఈ రూ. 262 ఆదాయాన్ని మదింపులో ఆదాయపన్ను అధికారి మొదటగా ఒక్కొక్క అప్పెల్లెంట్ కు వచ్చిన ఆదాయాన్ని నిర్ణయించి నమోదుకాని సంస్థ యొక్క లాభాలలో వారి వాటాను నమోదిత సంస్థల యొక్క నష్టంలో వారి వాటాను సెట్ ఆఫ్ చేయడం ద్వారా అప్పిలెంట్లలో ప్రతి ఒక్కరి మొత్తం ఆదాయాన్ని నిర్ణయించారు. అప్పీలేంట్లు, అప్పిలేటు అసిస్టెంట్ కమీషనర్కి చేసిన అప్పీల్ విఫలమైనందున అప్పీలు లను ట్రిబ్యునల్కి తీసుకు రాబడగా, ఇది కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ వర్సెస్ రతన్షి భవన్జీ , [1952]22 ITR 82 లోని నిర్ణయాలపై ఆధారపడి , నమోదుకాని సంస్థలో నష్టమును నమోదిత సంస్థ నుండి వచ్చే లాభాలకు వ్యతిరేకంగా ఎలా సెట్ ఆఫ్ చేయలేమో అలాగే నమోదిత సంస్థ నుండి వచ్చిన నష్టానికి వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేయ సాధ్యం కాదని పేర్కొంది. దానిపై చేసిన సూచనపై హైకోర్టు ట్రిబ్యునల్ నిర్ణయాన్ని విబేదిస్తూ , నమోదుకాని సంస్థ నుండి వచ్చే లాభాన్ని రిజిస్టర్డ్ సంస్థల నుండి వచ్చే నష్టానికి వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేయుట ద్వారా అసెస్సీల ఇతర ఆదాయం అయిన రూ. 262/- లకు వర్తించే పన్ను రేటును కనుగొనవచ్చు అని అభిప్రాయ పడినది. ఇంకనూ హైకోర్ట్ ఏమి అన్నదంటే నమోదిత సంస్థల నష్టాన్ని మదింపుదారులు మరుసటి సంవత్సరానికి కొనసాగించలేరని హైకోర్టు పేర్కొంది, ఎందుకంటే అటువంటి

నష్టాన్ని నమోదు కాని సంస్థ ల నస్టానుండి తప్పనిసరిగా పూరించినట్లు భావించాలి.హైకోర్టు యొక్క ధృవీకరణ పత్రంతో అప్పీల్

***తేల్చినది*** మొత్తం ఆదాయాన్ని తెలుసుకోవడానికి సెక్షన్లు 14[2] మరియు 16[1][ a] ల క్రింద, లాభం మరియు నష్టాలు ఒకదానికొకటి సెట్ ఆఫ్ చేయబడాలి మరియు నమోదుకాని సంస్థ యొక్క లాభాలలో ఒక భాగస్వామి యొక్క వాటా పన్ను నుండి మినహాయించబడినప్పటికీ , ఇది అతని మొత్తం ఆదాయపు పన్ను రేటు కోసం మాత్రమే చేర్చబడింది , సరైనది అని హైకోర్ట్ భావించడం వరకు సరిగా ఉన్నది కానీ, నమోదిత సంస్థలు అనుభవించిన నష్టాలను నమోదు చేయని సంస్థ లాభాలతో వారు శోషించబడినందున ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని హైకోర్టు భావించడాన్నితప్పు పట్టింది.

తీర్పు:

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నం.516 ఆఫ్ 1959.

1957 నాటి ఆదాయపు పన్ను రెఫరెన్స్ నం. 49 లో బాంబే హైకోర్టు సెప్టెంబర్ 3, 1957 నాటి తీర్పు మరియు ఆర్డర్ నుండి అప్పీల్.

జె. యామ్. థాకర్ , యెస్. యన్.ఆండ్లీ, జె. బి. దాదాచాంజీ, రామేశ్వర్ నాథ్ మరియు పి. యల్. వోహ్రా అప్పీలుదారులకు.

ప్రతివాది తరపున ఏ. యన్. కృపాల్ మరియు డి . గుప్తా.

1960 డిసెంబర్ 12 న న్యాయస్థానం తీర్పును గౌరవ న్యాయమూర్తి హిదయతుల్లా జె వెలువరించారు

ఈ ముగ్గురు అప్పీలుదారులు ఈ క్రింది ప్రశ్నకు సానుకూలముగా సమాధానమిచ్చిన బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వుపై అప్పీల్ చేసారు,:

"రిజిస్టర్ చేయని సంస్థ (దీనికి ప్రత్యేకంగా పన్ను విధించబడుతుంది) , నుండి అసెస్సీల వాటా ఆదాయం అంటే , రూ. 26,110 లను, రిజిస్టర్డ్ సంస్థల నుండి వారి వాటా నష్టానికి వ్యతిరేకంగా రూ. 13,167 సెట్ ఆఫ్ చేయవచ్చా?"

వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: అప్పీలుదారుల్లో ఇద్దరు సోదరులు, మరియు మూడవ అప్పీలుదారు మూడవ సోదరుడి వితంతువు, అతను హైకోర్టు సర్టిఫికేట్ మంజూరు చేసిన తర్వాత అప్పీల్ పెండింగ్‌లో ఉన్నప్పుడు మరణించాడు. ముగ్గురు సోదరులు రెండు నమోదిత సంస్థలు మరియు మరొక నమోదుకాని సంస్థలో భాగస్వాములు. అప్పీల్ చేయబడిన మదింపు సంవత్సరాలు 1948-49 మరియు 1949-50. 1948-49 మదింపు సంవత్సరానికి , ముగ్గురు సోదరుల ఆదాయం ఒకే విధంగా ఉంది మరియు ఇది క్రింది విధంగా ఉంది:

నమోదిత సంస్థల నుంచి... రూ. 11,902 నష్టం

1,265 నష్టం

-----------------

మొత్తం నష్టం రూ. 13,167/-

-----------------

నమోదుకాని సంస్థ నుండి ఆదాయం రూ. 26,110 లాభం

ఇతర ఆదాయం రూ. 262

సెక్షన్ 23 [5] క్లాజు [బి] నిబంధనల ప్రకారం నమోదుకాని సంస్థ యొక్క ఆదాయం ఆ సంస్థ భాగస్వాముల చేతికి చేరక పోయినా ఆ సంస్థ పై పన్ను విధించబడింది. మదింపులోని రూ. 262, ఆదాయాన్ని పన్ను అధికారి మొదటగా నమోదుకాని సంస్థ యొక్క లాభాలలో వారి వాటాను నమోదిత సంస్థల నష్టంలో వారి వాటాను సెట్ ఆఫ్ చేయడం ద్వారా అప్పిలెంట్లలో ప్రతి ఒక్కరి మొత్తం ఆదాయాన్ని నిర్ణయించారు. అప్పీలుదారులు వాదిస్తూ , రిజిస్టర్ చేయని సంస్థపై ఇప్పటికే పన్ను అంచనా వేయబడినందున, ఇలా చేయకూడదని , రిజిస్టర్డ్ సంస్థల వ్యాపారంలో నష్టం ఉన్నందున , నష్టాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి తమకు అర్హత ఉందని , ఈ రూ.262 పై పన్ను వేయకూడదని వాదించారు. ఆదాయపు పన్ను చట్టం 24(2) ప్రకారం నమోదు సంస్థల నష్ట ంగా వచ్చిన రూ. 12,905/- లను తదుపరి సంవత్సర ంలో చూపుకోడానికి వారికి అవకాశం ఉన్నవారై ఉన్నారని కూడా వారు వాదించారు . ఈ వాదనలను ఆదాయపు పన్ను అధికారి ఆమోదించలేదు , దీనిని వివరంగా

ప్రస్తావించాల్సిన అవసరం లేదు. 1949-50 మదింపు సంవత్సరానికి సంబంధించిన అంచనా కూడా ఇదే తరహాలో జరిగింది.

ప్రతి అసెస్‌మెంట్ సంవత్సరానికి ముగ్గురు అప్పీలుదారులు మూడు అప్పీలు ట్రిబ్యునల్‌కు తీసుకెళ్లారు కానీ అప్పిలేట్ అసిస్టెంట్ కమీషనర్‌కు అప్పీల్ చేసినా ఫలితం లేకపోయింది. ఈ అప్పీళ్లు అన్నీ ఒకే కామన్ ఆర్డర్ ద్వారా పరిష్కరించబడ్డాయి. సెక్షన్ 24(1) లోని రెండవ నిబంధనపై ఆధారపడి ట్రిబ్యునల్ తేల్చినది ఏమనగా, "రిజిస్టర్ చేయని సంస్థలో నష్టాన్ని ఆ నిబంధన ప్రకారం రిజిస్టర్డ్ సంస్థ నుండి వచ్చే లాభాలకు వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేయలేనట్లే , నమోదుకాని సంస్థలోని లాభాలను రిజిస్టర్డ్ సంస్థ నుండి వచ్చే నష్టానికి వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేయలేము". ట్రిబునల్ ఇలా చేయుటలో ఆదాయపు పన్ను కమీషనర్ వర్సెస్ రతన్షి భవన్‌జీ [1952] 22 ITR 82 కేసులోనూ, పంజాబ్ హైకోర్టు లోని బంకా మాల్ నిరంజన్‌దాస్ వర్సెస్ కమీషనర్ ఆఫ్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ [1951] 20 ITR 536 కేసుని ఉటంకిస్తూ, మద్రాస్ హైకోర్టు నిర్ణయానికి ప్రాదాన్యత ఇచ్చినట్లుగా గొచ్చరిస్తుసున్నది. 1949-50 అసెస్‌మెంట్ సంవత్సరానికి కూడా అదే భాష్యం [రీజనింగ్] చెపుతూ తత్ఫలితముగా , మొత్తం ఆరు అప్పీళ్లు అనుమతించబడ్డాయి.

ట్రిబ్యునల్ యొక్క ఉత్తర్వుల కోసం పైన పేర్కొన్న పాయింట్‌తో పాటు , కొన్ని ఇతర ప్రశ్నలను కూడా లేవనెత్తి , వీటి కింద కూడా నిర్ణయం కోసం హైకోర్టుకు రిఫర్ చేయమని సెక్షన్ 66(1) క్రింద మదింపుదారులు అడిగారు . కమీషనర్ కూడా పైన పేర్కొన్న నిర్ణయానికి సంబంధించి సూచనను కోరారు. ట్రిబ్యునల్ మదింపుదారుల ప్రమేయం తో రెండు ప్రశ్నలను మరియు కమిషనర్ యొక్క ప్రమేయం తో మేము ఇప్పటికే కోట్ చేసిన ఒక ప్రశ్నను సూచించింది. హైకోర్టులో, మదింపుదారులు రెండు ప్రశ్నలను విరమించుకొన్న ందున, తదనుగుణంగా హైకోర్టు మిగిలిన ప్రశ్నపై , అప్పీలులో ఉన్న తీర్పు మరియు ఆర్డర్‌లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. హైకోర్టు ట్రిబ్యునల్ నిర్ణయానికి భిన్నంగా తీర్పు ఇస్తూ నమోదుకాని సంస్థ నుండి వచ్చే లాభాన్ని నమోదిత సంస్థల నుండి వచ్చే నష్టాలకు వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేస్తేనే రూ. 262 ల వర్తింపచేయవలసిన ఆదాయపు పన్ను రేటు తెలుస్తుందని ఎందుకనగా, ఇది మదింపుదారుల ఇతర ఆదాయం కాబట్టి. నమోదిత సంస్థల నష్టాన్ని మదింపుదారులు మరుసటి సంవత్సరానికి కొనసాగించలేరని హైకోర్టు పేర్కొంది , ఎందుకంటే అటువంటి నష్టం నమోదుకాని సంస్థ యొక్క లాభాలలో కలిసిపోయినట్లు భావించాలి అని. అయితే, ఇది ఈ కోర్టుకు అప్పీల్ చేయడానికి తగిన కేసు అని ధృవీకరించింది మరియు ప్రస్తుత అప్పీల్ దాఖలు చేయబడింది.

మా అభిప్రాయం ప్రకారం , హైకోర్టు సూచించిన ప్రశ్నకు సరిగ్గా సమాధానం ఇచ్చింది కానీ రిజిస్టర్డ్ సంస్థల నష్టాలను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదనడాన్ని తప్పు పట్టింది , ఎందుకంటే అవి నమోదుకాని సంస్థ యొక్క లాభాలలో కలిసిపోయినట్లు భావించాలి.

మేము హైకోర్ట్ కేసు యొక్క మొదటి భాగంలో తీర్పుతో గణనీయంగా అంగీకరిస్తు నందున , హైకోర్టు నిర్ణయానికి దోహదపడియన కారణాలను నిశితంగా లేదా వివరంగా పరిశీలించాల్సిన అవసరం లేదు. మా అభిప్రాయం ప్రకారం , విషయం చాలా సరళమైనందున సులబమైన చిన్న పరిధిలో చెప్పవచ్చు. ఆదాయపు–పన్ను చట్టంలోని సెక్షన్ 3 కింద , మునుపటి సంవత్సరం మొత్తం ఆదాయానికి సంబంధించి వార్షిక చట్టం ద్వారా నిర్దేశించబడిన రేటు లేదా రేట్ల ప్రకారం అసెస్‌మెంట్ సంవత్సరానికి ఆదాయపు పన్ను విధించబడుతుంది. సెక్షన్ 14 (2)(ఏ), 1956లో దాని సవరణకు ముందు, సెక్షన్ 16 లోని ఉప సెక్షన్ (1) లోని క్లాజు [బి] లో నిర్దేశించిన పద్ధతిలో గణించబడవలే . సంస్థ యొక్క లాభాలు మరియు ఆదాయం లో తన వాటాలో ఏదైనా భాగానికి సంబంధించి నమోదుకాని సంస్థ యొక్క భాగస్వామి అయినట్లయితే, మదింపుదారుడు పన్ను విడిగా చెల్లించకూడదు ఎందుకనగా , దానిపై సంస్థ ఇప్పటికే పన్ను చెల్లించింది. నమోదుకాని సంస్థ నుండి అతను అందుకున్న లాభాల వాటాకు సంబంధించి మరియు నమోదుకాని సంస్థపై ఇప్పటికే పన్ను విధించినందుకు సంబంధించి నమోదుకాని సంస్థలో భాగస్వామిగా ఉన్న అసెస్సీ వాటాకు పన్ను నుండి మినహాయింపును ఈ విభాగం ఇచ్చింది. సెక్షన్ 16(1)(a) క్రింద, మదింపుదారు యొక్క మొత్తం ఆదాయాన్ని గణించడంలో , ఉప సెక్షన్ [2] కింద మినహాయించబడిన ఏదైనా మొత్తాన్ని పరిగణించి సెక్షన్ 14 (2) వలన చేర్చబడుతుంది. ఆ రెండు సెక్షన్ల మిశ్రమ ప్రభావం హైకోర్టు ఇలా పేర్కొంది,

"నమోదు చేయని సంస్థ యొక్క లాభాలలో భాగస్వామి యొక్క వాటా పన్ను నుండి మినహాయించబడినప్పటికీ, అది అతని మొత్తం ఆదాయంలో తీసుకొని ఆదాయ పన్ను రేటు ప్రయోజనం కోసం మాత్రమే చేర్చబడుతుంది."

ఇది సరైన విశ్లేషణ అని మేము అంగీకరిస్తున్నాము. ట్రిబ్యునల్ సెక్షన్ 24(1) రెండవ నిబంధనపై ఆధారపడింది . ఇది క్రింది విధంగా చదవబడుతుంది:

"సెక్షన్ 23 లోని సబ్–సెక్షన్ (5)లోని క్లాజ్ (బి) నిబంధనల ప్రకారం మదింపుదారుడు అంచనా వేయబడని రిజిస్టర్ చేయని సంస్థ అయితే ... అటువంటి నష్టం ఏదైనా ఆదాయం, లాభాలకు వ్యతిరేకంగా మాత్రమే సెట్ ఆఫ్ చేయబడుతుంది మరియు సంస్థ యొక్క లాభాలు మరియు పేర్కొన్న సంస్థ యొక్క భాగస్వాములలో ఎవరి ఆదాయం , లాభాలు మరియు లాభాలకు వ్యతిరేకంగా కాదు ; మరియు

మదింపుదారు ఒక నమోదిత సంస్థ అయితే, ఇతర ఆదాయం, లాభాలు మరియు సంస్థ యొక్క లాభాలకు వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేయలేని ఏదైనా నష్టం సంస్థ యొక్క భాగస్వాముల మధ్య విభజించబడాలి మరియు ఈ సెక్షన్ కింద సెట్ ఆఫ్ చేయబడిన నష్టం మొత్తాన్ని వారు మాత్రమే కలిగి ఉంటారు."

ట్రిబ్యునల్ ఈ నిర్ణయానికి వచ్చింది , "...నష్టాన్ని చవిచూసిన నమోదుకాని సంస్థలో భాగస్వామిగా, ఇతర మూలాల నుండి వచ్చిన ఆదాయానికి వ్యతిరేకంగా నమోదుకాని సంస్థలో తన వాటా నష్టాన్ని పూరించడానికి అనుమతించబడదు. ఇతర వనరుల నుండి అతని నష్టాన్ని నమోదు చేయని సంస్థ నుండి అతని వాటా ఆదాయానికి వ్యతిరేకంగా కూడా సెట్ ఆఫ్ చేయలేము.

ట్రిబ్యునల్ యొక్క నిర్ణయం ఆదాయపు పన్ను చట్టంలోని ఏదైనా నిర్దిష్ట నిబంధనపై ఆధారపడి లేదు, ఇతర మార్గంలో కూడా వర్తింపజేయడానికి నష్టం గురించిన నిర్దిష్ట నిబంధనను నిర్వహించడం ద్వారా సమ తార్కికంపై ఆధారపడిఉన్నది. అన్నింటినీ హైకోర్టు సరిగ్గానే ఎత్తి చూపింది . సెక్షన్ 14 , సబ్ సెక్షన్ (2) ప్రకారం నమోదుకాని సంస్థ యొక్క లాభాలను భాగస్వాముల చేతుల్లో పన్నుకు సంబంధించిన బాధ్యత నుండి సేవ్ చేయడం వలన పన్ను వర్తించే రేటును నిర్ణయించడానికి ఇది మొత్తం ఆదాయం యొక్క గణనను ప్రభావితం చేయలేదు.

అయితే, ఈ నిర్ణయం దృష్ట్యా , మదింపుదారులు తదుపరి సంవత్సరం లేదా సంవత్సరాల్లో నమోదిత సంస్థల నుండి నష్టాన్ని తదుపరి సంవశ్చరానికి ముందుకు తీసుకువెళ్లగలరా అనే ప్రశ్న హైకోర్టు ముందు తలెత్తింది. నష్టాన్ని తాము ముందుకు తీసుకెళ్లలేమని హైకోర్టు తేల్చి చెప్పింది అది సెక్షన్ 24 కి విరుద్దముగా ఉన్నది. ఇతర ఆదాయానికి వర్తించే రేటుకు సంబంధించిన ప్రశ్నతో వ్యవహరించడంలో హైకోర్టు ఈ అంశాన్ని తిరస్కరించింది మరియు మా దృష్టిలో , సెక్షన్ 14(2) మరియు 16(1)(a) ప్రకారం సరిగ్గా , మొత్తం ఆదాయాన్ని తెలుసుకోవడానికి , లాభాలు మరియు నష్టాలు ఒకదానికొకటి సెట్ అఫ్ చేయబడాలి. హైకోర్ట్ తీర్పు ఇస్తూ నిజానికి , రిజిస్టర్ చేయని సంస్థ నుండి వచ్చే లాభాలను రిజిస్టర్డ్ సంస్థల నష్టాలకు వ్యతిరేకంగా సెట్ ఆఫ్ చేస్తే , అటువంటి నష్టాలు మరుసటి సంవత్సరానికి ఫార్వార్డ్ చేయబడవని మరియు అది రుసుములకు విరుద్ధంగా ఉంటుందని ట్రిబ్యునల్ గతంలో పేర్కొంది . సెక్షన్ 24 మరో బిన్నమైన విదముగా ఉండి , నస్టాన్ని, లాభం లో నుండి తీసేవరకూ తదుపరి సంవశ్చరానికి , సంవశ్చరాలకు తీసుకువెళ్లే మరో ప్రత్యక పరిస్తితి లో చూడలేదు. అసెస్మెంట్ సంవత్సరంలో పన్ను విధించబడే అతని ఆదాయానికి వర్తించే రేటును కనుగొనే ఉద్దేశ్యంతో మదింపుదారు యొక్క మొత్తం ఆదాయాన్ని నిర్ణయించాల్సిన విధానంతో దీనికి పెద్దగా సంబంధం లేదు. ఈ పొడిగించిన పద్ధతిలో 14(2) మరియు 16(1)(a) చదవడం కొన్ని సందర్భాలలో సెక్షన్ 24 స్పూర్తిని రద్దు చేసినట్లు అవుతుంది . అలాంటి ఉద్దేశం వ్యక్తపరచబడలేదు మరియు అది సూచించబడలేదు. మా

అభిప్రాయం ప్రకారం , ప్రధాన సమస్యపై మరియు దాని అభిప్రాయం కోసం వేసిన ప్రశ్నలోని ఒక అంశంపై హైకోర్టు నిర్ణయం సరైనదే అయినప్పటికీ , నమోదుకాని సంస్థ యొక్క లాభాలతో నమోదిత సంస్థల నష్టాలు కలగలసి పోయినందున ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని నిర్ణయించడంలో తప్పు జరిగింది.

ఈ మేరకు హైకోర్టు తీర్పును , ఉత్తర్వులను సవరించనున్నారు. ఆ సవరణకు లోబడి , అప్పీల్ కొట్టివేయబడుతుంది. కేసు పరిస్థితులలో, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఆర్డర్ ఉండదు.

సవరణతో అప్పీల్ కొట్టివేయబడింది.